RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం 23-03-2025
సంపుటి : 2 | సంచిక : 287 | పేజీలు : 8 | వెల రూ. :5/-



## మెట్రోరైల్ సమయం పొడిగింపు

ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

2 లో



## దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

- కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి
- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోంది
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు



డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్ లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్ష నేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు.

2 లో

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది



- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

2 లో

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్



2 లో

## మీ హయాంలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?

- మీరు అస్తవ్యస్తం చేసిన వ్యవస్థలను మేము గాడిలో పెడుతున్నాం
- మీరు చేసిన అప్పులు తీర్చలేక అవస్థలు పడుతున్నాం
- కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక ఎకరాకు నీళ్లు ఇచ్చారా?
- ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్కరోజైనా నడుచుకున్నారా? ఆర్థిక
- క్రమశిక్షణ లేనిది మీకా? మాకా? ప్రతి ఏటా బడ్జెట్
- బడ్జెట్‌పైచర్చ ముగింపు సందర్భంగా గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

2 లో



## హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా
పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండిరచారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా

మిగతా 2లో

## తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే



- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి
- తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది
- ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

**గజ్వేల్, ప్రభాతసూర్యుడు :**

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో

మిగతా 2లో



## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

***బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు.***

5 లో

## దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

- కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి
- ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు
- వాననీటిని ఒడిసిపడితే రాయలసీమ..ఇక రతనాల సీమే
- పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్



**అమరావతి, ప్రభాతసూర్యుడు :**

దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా

మిగతా 2లో

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

హైదరాబాద్,ప్రభాతసూర్యుడు: కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

చెన్నై,ప్రభాతసూర్యుడు: జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడిరచారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.



# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

మొదటి పేజీ తరువాయి

చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. `కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

చెన్నై,ప్రభాతసూర్యుడు: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా ,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్‌పేయి కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# మీ హయాంలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?

హైదరాబాద్,ప్రభాతసూర్యుడు: : పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము గాడిలో పెడుతున్నామన్నారు. శుక్రవారం రాత్రి శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ముగింపు సందర్భంగా భట్టి రెండు గంటలపాటు చేసిన ప్రసంగంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో ప్రధాన ప్రతిపక్షం తరపున హరీష్ రావు లేవనెత్తిన ప్రతి అంశానికి ఆయన సవివరింగా వివరణ ఇస్తూ గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉన్న తేడాను ఎత్తి చూపారు. పదేళ్లలో 16 లక్షల 770 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టి వ్యవస్థలను విధ్వంసం చేసి, ఆర్థిక అరాచకం సృష్టించారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఇటువంటి వాళ్లు బుద్ధి మాంద్యం గురించి వ్యాఖ్యానాలు చేస్తారా? అని మాజీ మంత్రి హరీశ్‌రావుపై భట్టి ధ్వజమెత్తారు. అడ్డగోలుగా బడ్జెట్‌ను పెంచకుండా దుబారా ఖర్చులు తగ్గించామన్నారు. బడ్జెట్‌లో చేయగలిగినవే పెట్టామని, చెప్పిందే చేశామని, చేయాల్సినవి ఈ ఏడాదిలోనే చేసి చూపించామన్నారు. వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని భట్టి స్పష్టం చేశారు. మీ హయాంలో మాదిరిగా బడ్జెట్‌లో ప్రతిపాదించిన వాటిని సగానికి పైగా వదిలేయమన్నారు. బిఆర్ఎస్ హయాంలో201415 మొదలుకుని 2023 24 ఆర్థిక సంవత్సరం వరకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వాస్తవంగా ఖర్చు చేసిన లెక్కలతో సహా ఉదహరణలను భట్టి సభ ముందు ఉంచారు. బిఆర్ఎస్ హయాంలో చాలా వరకు బడ్జెట్ ఖర్చుపెట్టలేదని, జిఎస్‌టి వృద్ధి రేటు 8.4 శాతం ఉంటే తమ హయాంలో 12.3 శాతంగా ఉందని పేర్కొన్నారు. జాతీయ వృద్ధి 11.1 శాతం ఉంటే రాష్ట్ర వృద్ధిని 12.1 శాతానికి తీసుకెళ్లింది తమ హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు. 2015`16లో 15 శాతం నిధులు ఖర్చు చేయలేదని, 2016`17లో 6 శాతం నిధులు ఖర్చు చేయలేదని వెల్లడిరచారు. ఇక 2017 18లో 19 శాతం నిధులు ఖర్చు చేయలేదని, అదే విధంగా 2018`19లో 22 శాతం నిధులు ఖర్చు చేయలేదని పేర్కొన్నారు.2022`23, 2023 24లో 20 శాతం నిధులు ఖర్చు చేయలేదని వివరించారు. ఈ అంశాన్ని కాగ్ స్పష్టంగా పేర్కొందని భట్టి సభకు చూపించారు. మీ లాగే బడ్జెట్ ను పెంచుకుంటూపోతే ప్రస్తుత బడ్జెట్ 4 లక్షల 18 కోట్లు దాటేదన్నారు. గత ప్రభుత్వంలా అడ్డగోలుగా బడ్జెట్ ను పెంచలేదని, 4.7 శాతమే బడ్జెట్ పెంచామని, అందుకే బడ్జెట్‌ను 3.04 లక్షల కోట్లకు కుదించామన్నారు. . అందుకే చేయగలిగినవే బడ్జెట్‌లో పెట్టామని, వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమ ఏడాది మూడు నెలల పాలనలో వచ్చిన ఆదాయం 2లక్షల 80 వేల 603 కోట్లు కాగా అందులో ఉద్యోగుల జీతాలకు రూ. 77 వేల కోట్లు, అప్పులకు 88 వేల కోట్ల వడ్డీలు కట్టామని పేర్కొన్నారు. ఇతరత్రా పథకాలకు లక్షా 34 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడిరచారు. మొత్తంగా రూ.2లక్షల 99వేల414 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మీరు చెప్పుకునే ఘనత ఒక్క కాళేశ్వరం ఒక్కటేనని పేర్కొంటూనే ఆ కాళేశ్వరం ఎట్లుందో మనందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. క్రమశిక్షణ లేకనే అడ్డగోలుగా ఖర్చు చేసింది మీరేనని బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిమాంద్యం మందగించిందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బాష పట్లస్ పద్ధతి మార్చుకోవాలని, మీ మాదిరిగా నోరు జారమని దుయ్యబట్టారు. సిఎం రేవంత్ నాయకత్వంలో యావత్ మంత్రివర్గం కూర్చుని బడ్జెట్ ఆశలపల్లకీలో ఉండకూడదని, ఎవరేమనుకున్నా ప్రజలకు మనం వాస్తవాలు చెప్పాలని, ఆ వాస్తవాలకనుగుణంగా తెలంగాణకు పునాదులు వేద్దామన్నారు.

పది సంవత్సరాల వరకు ఇప్పటివరకు ఆ గ్యాప్ ఎంత ఉందనేది అర్థమవుతోందన్నారు. హరీశ్‌రావు 10 సంవత్సరాలు మంత్రిగా చేశారని, కొద్ది రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా చేశారని గుర్తు చేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపించి తెలంగాణ అభివృద్ధి గురించి వీసమెత్తు ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకు విక్రయం జరుగుతూ ఉండేది. ఒక్క ఇసుకలోనే 30 వేల టన్నుల ఇసుక 70 వేల టన్నులకు పెరిగిందన్నారు. రోజుకు కోటిన్నర వచ్చే ఆదాయం నేడు మూడు కోట్లకు పెరిగిందని, సంవత్సరానికి రూ.600 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయామని వెల్లడిరచారు. ఏడాది మొత్తంగా రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఖజానానికి రావాల్సింది ఎక్కడికి పోయిందో చెప్పాలని కోరారు. ఇసుక మాఫియాని పూర్తిగా కట్టడి చేశామని, రాష్ట్రంలో ఉన్న అన్ని మాఫియాలను కట్టడి చేస్తామని అన్నారు. సహజ వనరులు ప్రతీదీ ఈ రాష్ట్ర ఖజానాకు జమ కావాల్సిందేనని స్పష్టం చేశారు. రుణమాఫీ పేరు మీద అదనంగా రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టాం. రూ.57,946 ఉద్యోగాలు ఇచ్చాం. ఇంటికో ఉద్యోగం అన్నారు. ఇచ్చారా? అని నిలదీశారు. మేమెప్పుడు అడ్డగోలుగా మాట్లాడలేదు. మేము పడ్డ అవమానాలు ఇంకెవరూ పడి ఉండరు. సిఎల్‌పి బృందంగా భద్రాచలం బయల్దేరితే అడవుల్లో అర్ధరాత్రి శాసనసభ్యులను వదిలేసింది మీరు కాదా .. ప్రజాస్వామ్య బద్ధంగా ఒక్కరోజైనా మీరు నడుచుకున్నారా అని ప్రశ్నించారు. వీరు నిర్బంధం గురించి మాట్లాడే నైతిక అర్హత మీకెక్కడిది అని ప్రశ్నించారు. ఇక కృష్ణా జలాల గురించి మాట్లాడారు. శ్రీశైలం, జూరాల మధ్య రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతూ ఉన్నారని, ప్రతిపక్షంలో ఉండి మేం ఆపడానికి ప్రయత్నిస్తే మమ్మల్ని అనాడు అరెస్ట్ చేసిన మీరే ఇప్పుడు కృష్ణా జలాలపై పెడబొబ్బలు పెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను నుంచి అక్రమంగా దోచుకువెళుతున్న నీటిని నిలుపుదల చేయడానికి సుప్రీంకోర్టు దాకా వెళ్లి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాంటిది మీరే ఇప్పుడు వాటిపై మాట్లాడుతుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయకపోగా ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడిని బర్తరఫ్ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రజలను ఆశల్లో ఉంచి గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు తన సమాధానం సవివరంగా ఉండడంతో ఇక క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని భట్టి ప్రకటించగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించారు. కాగా శాసనమండలిలో సైతం రిప్లై ఇచ్చిన అనంతరం వాయిదా వేశారు.

## హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించారు. రైతులతోసంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

మొదటి పేజీ తరువాయి

ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీళ్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటి కుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను.. అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను.. త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడిరచారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను.. నా ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు ఇస్తా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కొణిదెల గ్రామంలో అమలు చేస్తా.. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తా.. టెంట్ వేసి అక్కడే రెండు మూడు రోజులు ఉంటాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది.

నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం అని పవన్ అన్నారు.

23.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ,
మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీఓగా ముక్కపాటి నరసింహారావు

చిలుకూరు, ప్రభాత సూర్యుడు:

చిలుకూరు మండలం నూతన ఎంపీ ఓ (మండల పంచాయతీ అధికారి) గా ముక్కపాటి నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఎంపీ ఓ గా పనిచేసి బదిలీలో చిలుకూరు మండలం వచ్చినట్లుగా ఆయన తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, సూపరిండెంట్ ప్రతాప్, గ్రామ కార్యదర్శులు వెలిశాల శౌరిక, పూల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల కార్యదర్శులు , సిబ్బంది ,నూతన ఎంపీ ఓ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పతి నీటి చుక్కనూ ఒడిసి పట్టాలి

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతసూర్యుడు:



ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం లోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారం తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.
అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృథా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.


## తల్లితో ఎఫైర్ పెట్టుకుని కూతురికి కడుపు చేసిన బాబాయ్

మహబూబాబాద్, ప్రభాత సూర్యుడు:

వరుసకు మరిదయ్యే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించి.. సొంత కూతురిని ఆ దుర్మార్గుడి కామాగ్నికి బలి చేసిందో తల్లి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో శనివారం అబార్షన్ కేసు విచారణలో దారుణాలు వెలుగు చూశాయి. నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో కొన్నాళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.. భార్య తన కూతురితో కలిసి భువనగిరి జిల్లా ఘట్కేసర్ ప్రాంతంలో నివాసముంటోంది. ఈ క్రమంలోనే ఆమెకు మరిది వరుసయ్యే రాము అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడిరది.. తల్లిని వలలో వేసుకున్న దుర్మార్గుడు ఈడుకొచ్చిన కూతురి కన్నేశాడు. తల్లి ప్రోద్భలంతో దుర్మార్గుడు పలుమార్లు అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సదరు బాలిక కొద్దిరోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. విషయం గుట్టు చప్పుడు కాకుండా తొర్రూరులోని అమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో బాలికకు అబార్షన్ నిర్వహించారు. బాలికకు అబార్షన్ జరిగిన విషయం చైల్డ్ లైన్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు.

## మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.



## జనాభా ప్రాతిపదికగా విభజిస్తే తీరని నష్టం

- దీనిని మనమంతా అడ్డుకుని తీరాల్సిందే
- డీలిమిటేషన్‌పై పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

విజయవాడ, ప్రభాత సూర్యుడు:

జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు49,41,54 కలిపి 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే... సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితమవుతుందన్నారు. ఇది కాదా దక్షిణ భారతానికి జరిగే అన్యాయమని మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత మోదీకి బుద్ధి రాదన్నారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లే అని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసినట్లే అని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌పై రాజకీయాలు పక్కన పెట్టి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ముందుకు రావాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. కాగా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై దక్షిణాది రాష్ట్రాలు సమావేశమయ్యాయి.

# భర్తను చంపి ప్రియుడితో మజా

ముస్కాన్, సాహిల్‌ల
కేసులో ఆసక్తికర విషయాలు

లక్నో, ప్రభాతసూర్యుడు:

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో వెలుగు చూసిన మర్చంట్ నేవీ మాజీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో మరిన్ని ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. హత్య అనంతరం తమ కదలికలను ఎవ్వరూ గుర్తించకుండా అతడి భార్య, ఆమె ప్రియుడు ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. ఇకపోతే ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు అప్పగించి త్వరగా శిక్ష పడేలా యత్నిస్తున్నారు. సౌరభ్ హత్య కేసుకు సంబంధించి ముస్కాన్, సాహిల్‌లకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిగేలా చూస్తామని సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వెల్లడిరచారు. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ ముగియగానే తమ కస్టడీలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఛార్జిషీటు దాఖలు చేయడాన్ని ప్రాధాన్యంగా తీసుకున్నామని, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. అయితే హత్య తరవాత ముస్కాన్, సాహిల్‌లు హిమాచల్‌ప్రదేశ్ కసోల్‌లోని ఓ హోటల్‌లో భార్యాభర్తలుగా చెప్పుకొని ఆరు రోజులు గడిపినట్లు వెల్లడైంది. ప్రియుడు సాహిల్‌తో కలిసి భర్త సౌరభ్ శుక్లాను మార్చి 4న ముస్కాన్ హత్య చేసింది. మత్తుమందు ఇచ్చిన తర్వాత ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. మృతదేహాన్ని ముక్కలుగా నరికి, డ్రమ్‌లో పెట్టి సిమెంట్‌తో సీల్ చేశారు. అనంతరం హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లారు. భార్యాభర్తలుగా చెప్పుకుని కసోల్‌లోని ఓ హోటల్‌లో మార్చి 10న దిగారు. అక్కడే ఆరు రోజులు ఉండి 16వ తేదీన వెళ్లిపోయారు. వారితోపాటు ఓ డ్రైవర్ కూడా ఉన్నట్లు హోటల్ యజమాని పోలీసులకు వెల్లడిరచాడు. సాధారణంగా హిమాచల్‌కు వచ్చే టూరిస్టులు కొత్త ప్రదేశాలు చూస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తుంటారు. కానీ, ఈ జంట మాత్రం రోజు మొత్తం హోటల్‌లోనే గడిపారని, కేవలం రోజులో ఒక్కసారి మాత్రమే బయటకు వెళ్లేవారని హోటల్ యజమాని పేర్కొన్నాడు. అలా చేయడం అసాధారణంగానే అనిపించిందని, కనీసం రూమ్ శుభ్రం చేసేందుకు సిబ్బందిని కూడా గది లోనికి రానివ్వలేదని చెప్పాడు. హోటల్ నుంచి వెళ్లిపోయేటప్పుడు.. తాము మనాలీ నుంచి వచ్చామని, యూపీకి వెళ్తున్నామని చెప్పినట్లు తెలిసింది.

## దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు

నాగపూర్ అల్లర్లపై
సమీక్షలో సిఎం ఫడ్నవీస్ వెల్లడి

ముంబై,మార్చి22(ఆర్ఎన్ఎ:

మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటుచేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 44.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు. అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనీపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

- తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢల్లీ,మార్చి22(ఆర్ఎన్ఎ: మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీకరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

## హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

తొలిసారి ఛత్తీస్‌ఘడ్
రచయితకు అవార్డు

న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:

ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

## ఎడిటోరియల్



# జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు

ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు. గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది.ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందా రు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా.వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు.గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మరణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సం ఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం.మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు.ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టి పెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి.ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మా రింది. నక్సల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్‌ఎఫ్, డీఆర్‌జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్‌జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉన్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉదయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

## భరత మాత స్వేచ్ఛ కోసం ఉరి తాడుని
# ముద్దాడిన విప్లవ చైతన్య మూర్తులు

భరత మాతను బానిసపు సంకేళ్ళ నుండి విముక్తి చేయడానికై, మనందరి సంతోషం.. స్వేచ్ఛ కోసం 23 యేళ్ళ వయ్యస్సులోనే అనన్యమైన పోరాటాలు చేసి యావత్త భారత జాతి కి స్పూర్తిని కలిగించడం కోసం.. భరత మాత స్వేచ్ఛ కోసం ఉరి తాడుని ముద్దాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన భరత మాత ముద్దు బిడ్డల్లు, విప్లవ చైతన్య మూర్తులు సర్ధార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి మర్చి 23న. ఏ స్వార్థం లేకుండా, ఏ పదవులు, ప్రయోజనాలు ఆశించకుండా చిరు ప్రాయంలోనే భరత మాత స్వేచ్ఛ కోసం బలిదానం చేసిన ఆ ముగ్గురు యువ కిశోరాల త్యాగాలను మనం స్మరించికొని, వారి వర్ధంతి (23 మార్చి) రోజున వారికి మన హృదయపూర్వకంగా నివాళులు అర్పించడం ఈ దేశ పౌరులుగా మన కనీస బాధ్యత.. ఆ ముగ్గురునీ ఉరి తీసిన రోజు... భగత్ సింగ్ (సెప్టెంబరు 28, 1907 ?మార్చి 23, 1931):` స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు.భారత స్వాతంత్ర్యోద్యమమునకు పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులల్లో ఆయన ఒకరు. ఈ కారణంగానే 'షహీద్ భగత్ సింగ్ గా కొనియాడబడతాడు'. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 ` మార్చి 23, 1931):` భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమకారుడు. ఇతను భగత్ సింగ్ మరియు రాజ్‌గురు ల సహచరునిగా ప్రసిద్ధి. హరి శివరాం రాజ్ గురు (ఆగష్టు 24, 1908 ` మార్చి 23, 1931):` భారత స్వాతంత్ర ఉద్యమ, ఉద్యమకారుడు. మహారాష్ట్ర లోని ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. ఇతను భగత్ సింగ్ మరియు సుఖ్ దేవ్ ల సహచరునిగా ప్రసిద్ధి... 1928లో భారత్‌లోని వర్ధమాన





రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే కమిషన్ సభ్యుడిగా ఒక్క భారతీయుడిని కూడా నియమించకపోవడంతో భారత రాజకీయ పార్టీలు దానిని బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పలు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబరు 1928న కమిషన్ లాహోర్‌ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజ్‌పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. అయితే హింస తలెత్తడానికి పోలీసులు కారణమయ్యారు.1 సెప్టెంబర్ 1928లో లాహోర్‌లో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న 64 ఏళ్ల వృద్ధుడు లాలా లజపతిరాయ్‌పై సాండర్స్ అనే బ్రిటిష్ అధికారి పాశవికంగా లాఠీచార్జి చేసారు దాంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హతమార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్ మరియ సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. స్కాట్‌ను గుర్తించిన జై పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జేపీ సాండర్స్ కనిపించినప్పుడు సింగ్‌కు జై పాల్ సంకేతమిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంట పడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంట్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్‌ను హతమార్చినందులకు గాను భారత స్వాతంత్ర్యోద్యమంలో కృషి చేసిన ఈ ముగ్గురు విప్లవకారులు (భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖ్ దేవ్) లను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 సమయానికి ఉరి తీశారు. అప్పటి నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరి శిక్ష అమలు జరపడం జరిగేది కాదు. వారి మృత దేహాలను రహస్యంగా, జైలు వెనుక గోడలు పగుల గొట్టి తీసికొని వెళ్ళిసట్లెజ్ నది తీరాన హుస్సేన్‌వాలా అనే ఊరిలో దహనం చేశారు. మృత దేహాను చూసిన ప్రజలలో అలజడిని ఎదుర్కోకుండా ఇలా చేశారు.దేశమాత వీరపుత్రులైన రాజ్ గురు ,సుఖ్ దేవ్,భగత సింగ్ లను స్మరిద్దాం... వారు చేసిన త్యాగాలను మనమంతా కీర్తిద్దాం ... అమర జీవులకిదే ఘన నివాళులు.. ఇన్ క్విలాబ్ జిందాబాద్..

పెండ్యాల రామ్ కుమార్,
మంథని

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది

అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడం



తో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.


## మంచినే ఆలోచించాలి ..
# ఆచరించాలి!

మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేనునాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి!

# ఇంధన విధానంపై సమీక్షించాలి !

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్‌ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి.

బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది.




ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్లకుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు.

బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించుకోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

23.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

### దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**



మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండిరచి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి. వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీని వల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.




## ఖమ్మం స్టేషన్ దిశ తిరిగినట్టే

**ఖమ్మం, మార్చి 22, (న్యూస్ పల్స్)**

తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖమ్మం రైల్వే స్టేషన్ కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా మెరుగుపడుతోంది. 19వ శతాబ్దంలో స్థాపించబడి.. హైదరాబాద్ ` విజయవాడ రైలు మార్గం లో భాగంగా.. ఖమ్మం రైల్వే స్టేషన్ అనేక సంవత్సరాలుగా కీలకమైన మౌలిక సదుపాయాల కేంద్రంగా నిలిచింది. ఈ స్టేషన్.. దక్షిణ భారతదేశంలో ఉత్తర ` దక్షిణ రైలు మార్గాల కలయికకు ఒక ముఖ్యమైన పాయింట్ గా మారింది. అలాగే.. ఈ ప్రాంతంలో గనుల రవాణా, ముఖ్యంగా సింగరేణి కాలరీల నుండి బొగ్గు రవాణా వంటి వాణిజ్య కార్యకలాపాలు ఈ స్టేషన్ ద్వారా జరుగుతుంటాయి.అయితే.. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఎన్నో మౌలిక సదుపాయాలు ఆవిష్కరించబడుతున్నాయి. రూ. 25.41 కోట్ల వ్యయంతో.. ఈ స్టేషన్‌లో ఏసీతో కూడిన వేచియుండు గదులు, మెరుగైన టాయిలెట్లు, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ప్రయాణికుల సౌకర్యానికి కొత్త ఆధునిక సదుపాయాలను కలిపేలా పనిచేస్తున్నాయి.ప్రస్తుత పునరాభివృద్ధి పనులు ఇప్పటికే 45 శాతం వరకు పూర్తయినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల పనులు మొదలైన వాటి నిర్మాణాలు ప్రాముఖ్యత పొందాయి. వీటితో పాటు.. ప్లాట్ ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.. సి.ఓ.పి నిర్మాణాలు, సౌకర్యాల పెంపుదల కూడా కొనసాగుతున్నాయి. ఇలాంటి ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ప్రజల సౌకర్యానికి మేలు చేకూర్చుతాయి. జాతీయ రైల్వే నెట్ వర్క్ లో భాగంగా.. ఈ రైల్వే స్టేషన్లు కేవలం రవాణా కేంద్రాలుగా మాత్రమే కాకుండా.. ప్రాంతీయ వ్యాపార, వాణిజ్య, పర్యాటక కేంద్రాలుగా కూడా మారాయి. కావునా.. ఖమ్మం స్టేషన్ చుట్టు ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాలలో ఎక్కువగా వృద్ధి జరగనుంది.ఈ ప్రణాళికను తేవడం.. భారతీయ రైల్వే పథకాల్లో మరొక గొప్ప అడుగు. 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద అన్నివర్గాల ప్రయోజనాలకోసం తీసుకోబడిన ఈ చర్యలు.. రైల్వే ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా చేయడం కోసం పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు.. ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచనున్నాయి.



## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

### బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడిరచారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి



### కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

**సిద్దిపేట, ప్రభాతసూర్యుడు:**

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.



## అక్రమ అరెస్టులను సహించేది లేదు బయపడేది లేదు


### బీఆర్ఎస్ వై చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్

**చొప్పదండి**

బీ ఆర్ ఎస్ వై,బీ ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ముందస్తుగా పలువురు బీ ఆర్ ఎస్ వై,బీ ఆర్ ఎస్ వి నాయకులను శనివారం అరెస్టు చేసి కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదు, సహించేది లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి అరెస్టుల వళ్ళ ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప వేరే ఏమీ లేదని అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టులా అని తీవ్రంగా ఖండిరచారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,త్వరలో బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో లోచొప్పదండి యువజన విభాగం నియోజకవర్గం ఇంచార్జ్ బంధార అజయ్ కుమార్ గౌడ్, చొప్పదండి మండల యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తి విజయ్ కుమార్,చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి జనప శేఖర్, చొప్పదండి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్,చొప్పదండి విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్, రావణ్, మండల్ జనరల్ సెక్రెటరీ దాసరి అనిల్, మోదుంపల్లి రాజేందర్, పోరండ్ల నితీష్, ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో టెన్త్ పేపర్ లీక్

**నల్గొండ, ప్రభాతసూర్యుడు:**



నకిరేకల్ పట్టణం కడపర్తి రోడ్ లోని ఎస్ఎల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల సెంటర్ లో తెలుగు పేపర్ లీక్ కలకలం రేపింది. విద్యాశాఖ,పోలీసుల నిర్లక్ష్యం బయటపడిరది. శుక్రవారం ఉదయం విద్యార్థులకు ప్రశ్నా పత్రం ఇచ్చిన 10 సెకన్ ల వ్యవధిలోనే సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టింది. పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం విద్యార్థి సంఘాలు పై అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. విషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టారు. ఎగ్జామ్ సెంటర్ లోకి మొబైల్ ఎలా వెళ్లిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎగ్జామ్ సెంటర్ నుంచి వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం బయటకు వచ్చింది. క్షణాల్లో సదరు ఎగ్జామ్ సెంటర్ కు జీరాక్స్ ద్వారా ఆన్సర్ షీట్స్ అందించారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రైవేట్ స్కూల్స్ తో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కైనట్టు విద్యార్థి సంఘాల ఆరోపణ.

## రోడ్డు ప్రమాదంలో పోలీసు అధికారి దుర్మరణం

**హయత్ నగర్, ప్రభాతసూర్యుడు:**



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీ జాతీయ రహదారి పై రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన లో ఆడిషన్ ఎస్పీ టి ఎమ్ నందీశ్వర బాబ్జీ అక్కడిక్కడే మరణించారు. శనివారం ఉదయం 4.30 గంటలకి వాకింగ్ వెళ్ళడానికి జాతీయ రహదారి దాటుతుండగా మొదటగా ఒక బస్ డీ కొట్టడం తో కిందపడ్డారు. వెనకాల వస్తున్న నూజివీడు డిపోకు చెందిన బస్ డి కొట్టడం తో అయన అక్కడిక్కడే మృతి చెందారు. గత మూడు రోజుల క్రితం బాబ్జీ కి ఏసీపీ నుండి ఆడిషన్ ఎస్పీ గా ప్రమోషన్ వచ్చింది,ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ లో కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్నారు.ఇంకో మూడు రోజుల్లో డిజిపి ఆఫీస్ లో రిపోర్ట్ చెయ్యాల్సి ఉండగా ఇంతలోనే ప్రమాదం చోటుచేసుకుంది.




## జవాబుదారీతనం లేని ఎయిరిండియా

### విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం


**ముంబై, ప్రభాతసూర్యుడు:**

ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడిరచింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

## ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

### అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**



ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మ్మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# నీటిని పొదుపుగా వాడుకుందాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**



భూగర్భ జలాలను కాపాడుకుందాం. ప్రపంచ నీటి దినోత్సవం మనం నీటి గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్న దినం. అందరం ఒక సంకల్పం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా నీటిని పొదుపుగా వాడుకుందాం వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం. అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి ఈ ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతున్న సందర్భంగా గ్రౌండ్ వాటర్ కాపాడుకునే ప్రయత్నాలు తీసుకోవాలి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స తీసుకుంటున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి రాష్ట్ర వ్యాప్తంగా నీటిని ప్రతి చుక్కను పొదుపు చేసుకుంటూ కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్న ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అందరూ స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేయాలి. నీటిని పొదుపు చేసే చర్యలు తీసుకోవాలి. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మనం ఒక సంకల్పం తీసుకొని ప్రతిజ్ఞ తీసుకోవాలి.

# అబద్దాలు మాట్లాడిన మంత్రి కోమటి రెడ్డి క్షమాపణ చెప్పాలి

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**



తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు, భవనాల శాఖ ద్వారా జరిగిన అభివృద్ధి గణాంకాలను చెరిపి వేసే విధంగా మాట్లాడటం సిగ్గుచేటని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

బిఆర్ఎస్ పాలనలో నల్లగొండ నియోజకవర్గంకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో మంత్రి కోమటి రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజకవర్గంలో 279.5 కోట్లు ఖర్చు చేసి 80.1 కి.మీ రోడ్లు వేసినట్లు గుర్తు చేసారు. సభను, శాసన సభ్యులను తప్పుదోవ పట్టించే తీరు పట్ల స్పీకర్ కి ప్రివిలేజ్ మోషన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు ఎట్లుందంటే, ఎన్నికల సమయంలో అబద్దాలే, బయటా అబద్దాలే, ఇప్పుడు పవిత్రమైన శాసన సభలోనూ పచ్చి అబద్దాలే. అబద్దాలే ఆత్మగా, అబద్ధాలే అంతరాత్మగా 15 నెలల కాంగ్రెస్ పాలన కొనసాగుతన్నదని విమర్శించారు. అబద్దాల ప్రవాహాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలోనూ పారిస్తున్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు భవనాల శాఖ ద్వారా వేసిన రోడ్లు, బ్రిడ్జిల వివరాలను ఒక ప్రకటన ద్వారా విడుదల చేసారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 24,245 కి.మీ

కొత్తగా 8,578 కిలోమీటర్ల రోడ్ల ఏర్పాటు


ఇందులో రెండు లైన్ల రోడ్లు` 8218 కి.మీ

నాలుగు లైన్ల రోడ్లు`321 కి.మీ.

ఆరు లైన్ల రోడ్లు `39 కి.మీ

ప్రస్తుతం 32,717 కిలోమీటర్ల రోడ్లు.

కొత్త బ్రిడ్జీలు 382



# ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్**

**నిజామాబాద్, ప్రభాతసూర్యుడు:**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భా స్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.



# కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ బోల్తా


**16 మంది కూలీలకు గాయాలు**

**మంథని, ప్రభాతసూర్యుడు:**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడిరది. దీంతో 16మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడిరది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బెట్టింగ్ యాప్స్ తాట తీస్తున్న పోలీసులు

**హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు:**




తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్ గేమ్ లపై పోలీసులు ఫోకస్ చేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచనలతో ఏపీ, తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స ప్రమోట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారణకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం అప్రమత్తమైంది. మెట్రో రైలు లోపల, మెట్రో రైలు కోచ్ లపై ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలను తొలగించాలని నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మెట్రో రైలు కోచ్‌లు, రైలు లోపల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లపై ప్రకటనలు ఉన్నాయని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవయ్యాయి. దీనిపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అప్రమత్తమైంది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు, బెట్టింగ్ గేమ్ ప్రకటనలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని మెట్రో రైలు ఎండీ ఎన్వీస్ రెడ్డి తెలిపారు. తక్షణమే మెట్రో స్టేషన్లలో, మెట్రో రైలు కోచ్‌లపై, రైలు లోపల ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలు తొలగించాలని యాడ్ ఏజెన్సీలను, ఎల్ అండ్ టీ సిబ్బందిని ఆదేశించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ ఆన్‌లైన్ బెట్టింగ్ పై స్పందించారు. తెలంగాణలో బెటింగ్ యాప్స్‌పై 2017 నుంచి బ్యాన్ ఉందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ఇల్లీగల్ అని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు ఉంటాయన్నారు. తాము ఆన్‌లైన్ నుంచి ఇప్పటివరకు 108 బెట్టింగ్ యాప్స తొలగించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 800 వరకు కేసులు నమోదయ్యాయని షికా గోయాల్ వెల్లడిరచారు.యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావ్ హెచ్చరించారు.నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని సంస్థల్లో డబ్బు పెట్టుబడి పెట్టి ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని హెచ్చరించారు. తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని హెచ్చరించారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారుతున్నారు. అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటి కట్టడికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేస్తారని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నార.?కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ తెలిపారు.

# హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

**హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు:**



హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా మార్పు చెందుతోంది. ప్రపంచంలోని నలుమూలల నుంచి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ నగరానికి వస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉద్యోగులు నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశీయులు కూడా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగాలు చేస్తుండటం గమనార్హం. అందులోనూ ఐటీ రంగం రోజు రోజుకు అమాంతంగా పెరిగిపోతుండటంతో.. నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది.ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి. ఇండ్లు కొనటం అంటుంచితే.. కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..! హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..

1. జయభేరి ది పీక్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

అద్దె: రూ.4` 4.5 లక్షలు/నెలకు

నర్సింగిలో ఉన్న ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించబడిరది. క్లబ్ హౌస్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

2. ఫార్చ్యూన్ సోంటాలియా స్కై విల్లాస్, కోకాపేట

అద్దె: రూ.3.5`4.5 లక్షలు/నెలకు

6,333`7,333 చదరపు అడుగుల 4ఃఊఖ స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయి. గండిపేట్ చెరువు అందాలను ఆస్వాదించేందుకు ఇది బెస్ట్ ప్రాపర్టీ.

3. మై హోం భూజా, హైటెక్ సిటీ

అద్దె: గరిష్ఠంగా రూ. 3.2 లక్షలు/నెల

హైటెక్ సిటీలోని ఈ అపార్ట్‌మెంట్ 3, 4, 5ఃఊఖ అపార్ట్‌మెంట్లతో లగ్జరీ లివింగ్ అనుభూతిని అందిస్తుంది. స్కై లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా లాంటి ఫీచర్లు ఉన్నాయి.

ఇక.. అపార్ట్‌మెంట్ల సంగతి అంటుంచితే.. లగ్జరీ విల్లాల అద్దెలు వింటేనే షాక్ కొడుతుంది. మరి లగ్జరీ విల్లాల అద్దెలు ఎలా ఉన్నాయో చూద్దాం..

1. జయభేరి టెంపుల్ ట్రీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

అద్దె: రూ.5`5.8 లక్షలు/నెలు

లగ్జరీ విల్లాలు, ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన గ్రీన్ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైంది.

2. ఆదిత్య కాసా గ్రాండ్, గండిపేట

అద్దె: రూ.4.5 లక్షల పైమాటే

4, 5ఃఊఖ విల్లాలు, స్పేషియస్ ఇంటీరియర్స్, ప్రీమియం సౌకర్యాలతో టాప్ లగ్జరీ విల్లాల్లో ఇదీ ఒకటి.

3. మై హోం అంకుర్, తెల్లాపూర్

అద్దె: రూ.3.5`4.5 లక్షలు/నెలకు

తెల్లాపూర్‌లో 4ఃఊఖ విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, హై`ఎండ్ లివింగ్ అనుభూతితో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ఇది.

కేవలం ఇవే కాకుండా.. నగరంలోని ఆయా ప్రాంతాల్లో వెలిసిన ఆకాశాన్ని తాకే టవర్లలో ఇల్లు కొనటమే కాదు అద్దెకు ఉండటం కూడా చాలా ఖరీదుగా మారింది. లక్షల్లోనే అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

# భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు:**

హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడిరది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# అసెంబ్లీ లాబీ లో ఆంక్షలు

**హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు:**

తెలంగాణ అసెంబ్లీ లాబీలో ఆంక్షలు విధించారు. మంత్రుల చాంబర్ల ముందు నిల్చోవద్దని అదేశాలు జారీ అయ్యాయి. ప్రతీ మంత్రి ఛాంబర్ ముందు ప్రత్యేకంగా మార్షల్స్ ను ఏర్పాటు చేసారు. లాబీ పాస్‌లు ఉన్నా జర్నలిస్ట్ లకు లాబీకి నో ఎంట్రీ. మంత్రుల చాంబర్ల ముందు మీడియా ఉండవద్దని ఓరల్ అదేశాలు జారీ అయినట్లు సమాచారం.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

**ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం**

**హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు:**



హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి 2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడిరచింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ ‘‘ఐపీఎల్ 2025’’ మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్ 1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

# విద్యార్థుల, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?

**బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్...**

**జమ్మికుంట, ప్రభాతసూర్యుడు:**




ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల కోసం ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025` 26 సంవత్సరంకు గాను ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య రంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడంలో నిర్లక్ష్యం వ్యవహరించి విద్యా వ్యవస్థకు అన్యాయం జరిగిందని శనివారం రోజున విద్యా సంఘాల నాయకులతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున శనివారం ఉదయం పోలీసులు తన స్వగృహం ఆబాది జమ్మికుంటలో అక్రమంగా అరెస్టు చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము నరేష్, మాట్లాడుతూ విద్యారంగానికి మంత్రి కూడా లేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రంలో గురుకులాలో ఆహారంలో నాణ్యత లోపించి, సరిjైన సదుపాయాలు లేక జరుగుతున్న విద్యార్థుల మరణాలకు కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నని , తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నో రకాలైన ఇబ్బందులు ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకోవడమే తప్ప పేద ప్రజలకు కనీసం న్యాయం కూడా జరగకపోవడం ఇలా చెప్పకుండా పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలలో కేవలం 18 నెలల లోనే తీవ్ర వ్యతిరేకత రావడం జీర్ణించుకోలేక తెలంగాణ ప్రజల పైన సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, తెలంగాణ ప్రజలు గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు గాని విద్యార్థులు గాని ప్రతి ఒక్కరు బాగుపడడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే మళ్లీ పేద ప్రజల జీవితాలు బాగుపడతాయని అన్నారు. ఇలా ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి మా ఉద్యమాన్ని ఆపలేరని, తెలంగాణ ప్రజలు అంటేనే ఉద్యమకారులని ఉద్యమకారుల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గకరమని కొమ్ము నరేష్, అన్నారు...

23.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక





# అనూహ్యంగా ఆర్సీబీలోకి వచ్చా విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి అందరికీ తెలిసిందే. చాలా రికార్డులను తన ఖాతాలో వేసుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున ఈ ఏడాదితో కలిపి వరుసగా 18 సీజన్లు ఆడబోతున్నాడు. లీగ్ లో విరాట్ మినహా మరే క్రికెటర్ ఇంతకాలం ఒకే జట్టు తరపున ఆడిన దాఖలా లేదు. అయితే నిజానికి విరాట్ ను 2008 ఐపీఎల్ వేలంలో ఢల్లీ డేర్ డెవిల్స్ (ఇప్పుడు ఢల్లీక్యాపిటల్స్) కొనుగోలు చేయాల్సింది. అయితే వారి లెక్కలు తప్పడంతో విరాట్ లాంటి బ్యాటర్ ను మిస్ చేసుకున్నారు. అప్పుడున్న పరిస్థితుల్లో కోహ్లీ కంటే ఒక పేసరే మిన్న అని ఢల్లీఆలోచించడంతో ఆర్సీబీ చెంతకు కోహ్లీ చేరాడు. అప్పడు జరిగిన విషయాలను తాజాగా కోహ్లీ గుర్తు చేసుకున్నాడు. 2008 అండర్ -19 వన్డే ప్రపంచకప్ ముగిశాక, తనపై ఢల్లీకి ఆసక్తి ఉందని తెలిసిందని, తనను వాళ్లు పిక్ చేస్తారని భావించినట్లు కోహ్లీ తెలిపాడు. అయితే అనూహ్యంగా తాను ఆర్సీబీకి వచ్చానని కోహ్లీ చెప్పకొచ్చాడు. అండర్-19 ప్రపంచకప్ కప్ ముగిశాక ఇందులో పాల్గొన్న ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా వేలం నిర్వహించారు. అయితే ఢల్లీతొలుత తన వైపు ఆసక్తి చూపించినా, అప్పడున్న పరిస్థితుల్లో పేసర్ ప్రదీప్ సాంగ్వాన్ వైపు ఫోకస్ పెట్టారని చెప్పకొచ్చాడు. ఎందుకంటే అప్పటికే వాళ్ల బ్యాటింగ్ టీమ్ లో వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, గౌతం గంభీర్, దినేశ్ కార్తీక్, మనోజ్ తివారీ లాంటి దేశీ ప్లేయర్లతోపాటు తిలకరత్నే, దిల్షాన్, ఏబీ డివిలియర్స్ వంటి ఇంటర్నేషనల్ స్టార్లు ఉన్నారని అందుకే వారికి పెద్దగా బ్యాటర్ అవసరం పడలేదని కోహ్లీ విశ్లేషించాడు. అందుకే ఆ టోర్నీలో సత్తా చాటిన సాంగ్వాన్ ను తీసుకుని, బౌలింగ్ ను పటిష్ట పరుచుకున్నాడని తెలిపాడు. ఐపీఎల్లో వరుసగా 18వ ఏడాది ఆర్సీబీ తరపున కోహ్లీ పాల్గొవడం విశేషం. అయితే తొలుత తను ఒకలా భావిస్తే, డెస్టినీ మరోలా చేసిందని కోహ్లీ తెలిపాడు. అయినా ఆటను ఆస్వాదించడం ఎప్పడు కొనసాగించానని పేర్కొన్నాడు. ఢల్లీకి చెందిన కోహ్లీని ఢల్లీజట్టు తీసుకుంటుందని అప్పట్లో భావించినా, వివిధ సమీకరణాలతో ఆర్సీబీలోకి వచ్చి చేరాడు. ఆ తర్వాత తన సత్తా చాటడంతో ఆర్సీబీ పెర్మినెంట్ మెంబర్ గా మారిపోయాడు. ఇక ఐపీఎల్ 2025 శనివారం నుంచి ప్రారంభమవుతోంది. స్టార్టింగ్ మ్యాచ్ లో డిఫెండిరగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆర్సీబీ ఢీకొననుంది. మూడుసార్లు ఫైనల్స్ కు చేరినా, రన్నరప్ తోనే సంతృప్తి పడినా ఆర్సీబీ, ఈ సీజన్ లో కప్ప గెలవాలని తహతహలాడుతోంది. మరోవైపు గతేడాది టీ20లకు కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ ఏడాది ఐపీఎల్లో తను ఎలా ఆడతాడో అనే దానిపై అందరి ఫోకస్ నిలిచింది. అంతర్జాతీయంగా ఎన్నో టోర్నీలు సాధించినా, ఐపీఎల్ టైటిల్ మాత్రం విరాట్ కోహ్లీ జీవితంలో వెలితిగా నిలిచి పోయింది.




# అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు



అదిరిపోయే ఆరంభం

ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్

వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్

పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్


అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి రేa తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తురేa సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్‌సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.

# బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు

## నెటిజన్ల నుంచి గట్టినగా తగిలిన సెగ ... ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్

భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్ కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేదు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడిరచాల్సిన జట్టు. మనం ఓడిరచగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %Iూా% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.



# ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌పై వర్షం ప్రభావం

## మ్యాచ్ రద్దయ్యే అవకాశం

ఈసారి ఐపీఎల్ చాలా విభిన్నంగా ఉండనుంది. ఎందుకంటే కొత్త రూల్స్ వచ్చి చేరాయి. కొత్త కెప్టెన్లు వచ్చారు. అన్ని ఫ్రాంచైజీల్లో ఆటగాళ్లు మారిపోయారు. ఐపీఎల్ 2024 విజేత కేకేఆర్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి మ్యాచ్ జరగనుంది. ఇవాళ జరిగే మొదటి మ్యాచ్‌కు వాతావరణం అనుకూలంగా లేనట్టు కన్పిస్తోంది. ఐపీఎల్ తొలి మ్యాచ్ రెండు జట్లకు చాలా కీలకం కానుంది. ఆర్సీబీ అయితే పక్కా ప్లేయింగ్ 11 తో బరిలో దిగుతోంది. గత సీజన్ ఆరెంజ్ క్యాప్ విజేత విరాట్ కోహ్లీపై ఆర్సీబీ భారీ అంచనాలతో ఉంది. అటు కేకేఆర్ కూడా విజయంతో బోణీ కొట్టేందుకు యోచిస్తోంది. అయితే ఎవరి అంచనాలు ఎలా ఉన్నా ప్రకృతి మాత్రం మరోలా ఉంది. తొలి మ్యాచ్ జరిగే పరిస్థితి కన్పించడం లేదు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ రాత్రి 7.30 గంటకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే పశ్చిమ బెంగాల్‌లో రెండ్రోజుల నుంచి వర్షాలు పడుతున్నాయి. ఇవాళ కూడా కోల్‌కతాలో 90 శాతం వర్ష సూచనలు ఉన్నాయి. దీనికితోడు వడగండ్ల వాన పడవచ్చనే అంచనాలున్నాయి. మద్యాహ్నం నుంచి వర్షం ప్రారంభమయ్యే సూచనలు ఉన్నాయి. అయితే సాయంత్రం 6 గంటల తరువాత వర్షం పడే అవకాశం 25 శాతం ఉందని ఆక్యువెదర్ అంచనా వేస్తోంది. సాయంత్రం 7 గంటల తరువాత వర్షాలు పడే అవకాశం 10 శాతం ఉందని తెలుస్తోంది. శుక్రవారం అంటే మార్చ్ 21న కూడా వర్షం పడటంతో గ్రౌండ్ అంతటినీ కవర్లతో కప్పి ఉంచారు. ఎప్పటికప్పుడు నీటిని క్లియర్ చేసేందుకు డ్రైనేజీ సిస్టమ్ సిద్ధంగానే ఉంది. ఐపీఎల్ గ్రూప్ దశ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఆప్షన్ ఉండదు. వర్షం వల్ల మ్యాచ్ ఆలస్యమైతే నిర్ణీత సమయం కంటే గంట అదనంగా కేటాయిస్తారు. జట్టు ఫలితం తేల్చాలంటే రెండు జట్లు కనీసం 5 ఓవర్లు బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. కటాఫ్ టైమ్ రాత్రి 10.56 గంటలు కాగా అర్ధరాత్రి 12.06 గంటలకు ముగించాల్సి ఉంటుంది. మ్యాచ్ ఎంత ఆలస్యమైతే అంతగా ఓవర్ల తగ్గింపు ఉంటుంది. అప్పటికీ ఫలితం తేలకుంటే మాత్రం చెరో పాయింట్ ఇచ్చేస్తారు. ఐపీఎల్ 2025 సీజన్ 18 మ్యాచ్‌లు అన్నీ జియో హాట్‌స్టార్‌లో ఉచితంగా వీక్షించవచ్చు. అటు స్టార్ స్పోర్ట్స్‌లో కూడా ప్రసారం ఉంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ తీసుకునే అవకాశాలు ఎక్కువ. రెండు జట్ల మధ్య బలాబలాలు పరిశీలిస్తే కేకేఆర్ పైచేయిలో ఉంది.

# రజత్ పటీదార్‌కు అండగా ఉన్నాం

జట్టును పూర్తిగా అనుభవం

నిండిన ఆటగాళ్లతో నింపేశాం

సవాల్ ను ఎదుర్కొనేందుకు పటీదార్ సిద్ధం

ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 వచ్చేసింది. ఈడెన్‌గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్.. కోల్‌కతా జట్టుకు వార్నింగ్ ఇచ్చాడు.తాజాగా ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఆండీ ఫ్లవర్ కు 'కోల్‌కతా నుంచి ఆర్సీబీకి ఇబ్బందులు తప్పవా?' అని ఓ ప్రశ్న ఎదురవ్వగా... అతడు దీటైనా సమాధానం ఇచ్చాడు. ''అవును, ఈ మ్యాచ్ ఎంతో భయంకరంగా ఉండనుంది. హోరాహోరీగా ఉండబోతుంది. అయితే ఆ ఇబ్బందులు మా నుంచి కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు తప్పవు. ఐపీఎల్ 2025 సీజన్ గొప్పగా ప్రారంభం కానుందని భావిస్తున్నా. మేమంతా మా కొత్త కెప్టెన్ రజత్ పటీదార్‌కు అండగా ఉన్నాం. జట్టును పూర్తిగా అనుభవం నిండిన ఆటగాళ్లతో నింపేశాం. అతడు కూడా ఈ సవాల్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాడు. అతడి వెనకాల మేమున్నాం.'' అని ఆండీ ఫ్లవర్ పేర్కొన్నాడు.''కోల్‌కతా టీమ్ లో వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ రూపంలో అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. చక్రవర్తి గత మంచి ఫామ్ లో ఉన్నాడు. నరైన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచలోని అత్యుత్తమ జట్టుతో ఆడినప్పడే మనమేంటో, మన బలమేంటో తెలుస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ అయినా లేదా ఐపీఎల్ అయినా ఇదే చేయాలి.''''ఐపీఎల్ లో భారీ స్కోర్లు నమోదు అవ్వడం ట్రెండ్‌గా మారిపోయింది. బ్యాటర్లు బలంగా మారిపోతూ మరింత గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అలానే విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్లు ఐపీఎల్ లో మంచి స్థానం ఉంది. అతడు సూపర్ ఫిట్ గా ఉన్నాడు. బలమైన కుర్రాడిలా ఉన్నాడు. హై క్వాలిటీ, తెలివైన క్రికెటర్లకు ఐపీఎల్ లో మంచి చోటు ఉంది.'' అని ఆండీ ఫ్లవర్ పేర్కొన్నాడు.





# 'L2E: ఎంపురాన్' అన్ని రకాల అంశాలతో అందరినీ అలరించేలా ఉంటుంది. : మోహన్‌లాల్

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ మాట్లాడుతూ .. 'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని కూడా అన్ని భాషల వాళ్లు చూస్తున్నారు. ఇప్పుడు మేం పాన్ ఇండియా వైడ్‌గా చిత్రాలను చేస్తున్నాం. సినీ లవర్స్ అందరి కోసం మేం మూవీస్ తీస్తున్నాం. పృథ్వీరాజ్ ఈ చిత్రంతో తెరపై అద్భుతం చేశారు. మేం ముందుగా లూసిఫర్‌ను మూడు పార్టులుగా తీయాలని అనుకున్నాం. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే.. మూడో పార్ట్‌తో మళ్లీ వస్తాం. రెండేళ్లుగా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. సుజిత్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్ ఇలా అన్ని రకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన దిల్ రాజు గారికి థాంక్స్. తెలుగులో మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఆయనకు చాలా థాంక్స్. ఇలాంటి సినిమాను మేం ఎప్పుడూ ట్రై చేయలేదు. ఒరిజినల్ వర్షన్‌లానే తెలుగు వర్షన్ ఉంటుంది. తెలుగు డబ్బింగ్ కోసం చాలా కష్టపడ్డాం. చాలా అథాంటిక్‌గా ఉండాలని ప్రయత్నించాం. తెలుగు ప్రేక్షకులు తెలుగు వర్షన్‌లో చూస్తే.. ఒరిజినల్ సినిమానే అనుకుంటారు. ఎక్కడా డబ్బింగ్ సినిమా అన్నట్టుగా కనిపించదు. లూసిఫర్ సినిమాను అన్ని భాషల్లో రిలీజ్ చేయలేదు. కానీ అన్ని భాషల్లోకి ఆ చిత్రం రీచ్ అయింది. అందుకే ఇప్పుడు ఈ రెండో పార్ట్‌ను ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. ఈ మూవీని చూసిన తరువాత ఏ ఒక్కరూ కూడా ఎంత బడ్జెట్ అయి ఉంటందో అస్సలు అంచనా వేయలేరు. అలా ఎంత అంచనా వేసినా సరే దానికంటే ఎక్కువగానే ఉంటుంది. మోహన్‌లాల్ గారు ఇచ్చిన సపోర్ట్, ఆయనకు ఉన్న కాన్ఫిడెన్స్ వల్లే ఈ మూవీని ఇంత గ్రాండియర్‌గా, ఇంత హై బడ్జెట్‌లో తీయగలిగాం. ఈ క్రెడిట్ అంతా ఆయనదే.ఈ మూవీ కోసం మోహన్‌లాల్ గారు, నేను ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేశాం. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మూడో పార్ట్ చేసేలా సపోర్ట్ చేయండి' అని అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ .. 'లూసిఫర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మాలీవుడ్‌లో అత్యధిక బడ్జెట్‌తో తీసిన ఈ సీక్వెల్ ఏ రేంజ్‌లో ఉందో టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ట్రైలర్ అలా చూస్తూనే ఉండిపోయా. ఎంతో గ్రాండియర్‌గా అనిపించింది. స్క్రీన్ మీద మోహన్ లాల్ కనిపిస్తే వావ్ అనిపిస్తుంది.




# ఓదెల 2' గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా హీరోయిన్ తమన్నా భాటియా

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న సినిమా ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. హారర్, థ్రిల్లర్ చిత్రాలకు అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఓదెల 2 కథనం, సాంకేతిక అంశాల పరంగా ఇంతకు ముందు ఎప్పుడూ చూడని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. రిలీజ్ డేట్ పోస్టర్ తమన్నాను ఊహించని లుక్‌లో ప్రజెంట్ చేసింది. ఆభరణాలతో సాంప్రదాయ దుస్తులలో ధరించి, ఆమె ఒక సాధారణ మహిళగా కనిపిస్తునే ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, గాయం గుర్తులు క్యారెక్టర్ పై చాలా క్యురియాసిటీని పెంచాయి. వారణాసి నేపథ్యం మిస్టీరియస్ లేయర్ ని యాడ్ చేస్తున్నాయి. హెబా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ప్రెస్ మీట్ లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ గారు చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది గారు పార్ట్-2 ఐడియా చెప్పినప్పడు ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఏక్సైటింగ్ గా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ట్ లెవెల్ లో తీశారు. నేను ఏ సినిమా చేసిన ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఉండాలని కోరుకుంటాను. అలాంటి కొత్త ఎక్స్పీరియన్స్ ని ఇచ్చే సినిమా ఇది. భైరవి క్యారెక్టర్ చేయడం యాక్టర్ గా అదృష్టంగా భావిస్తున్నాను. నా కెరీర్ లో హైయెస్ట్ ఐషాట్ క్లోజప్స్ ఉన్న సినిమా ఇదే. భైరవి క్యారెక్టర్ ని బిలవబుల్, నేచురల్, మ్యాజికల్ గా చూపించడం నిజంగా బిగ్ ఛాలెంజ్. మధు గారు సినిమా ని చాలా గ్రాండ్ గా నిర్మించారు. ఇది గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండే సినిమా. తప్పకుండా అందరికీ గ్రేట్ బిగ్ స్క్రీన్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది'అన్నారు




# "సంతాన ప్రాప్తిరస్తు" నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ బిగిన్ చేశారు. ఈ నెల 26వ తేదీన ఫస్ట్ సింగిల్ 'నాలో ఏదో..' రిలీజ్ చేయబోతున్నారు. సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ కంపోజిషన్ లో హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరి మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ గా 'నాలో ఏదో..' పాటను చిత్రీకరించారు. ఈ పాటకు శ్రీజో లిరిక్స్ అందించారు. సింగర్స్ దినకర్ కల్వల, అదితి భావరాజు పాడారు. ఇటీవల డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేసిన "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ సాంగ్స్ మీద కూడా మ్యూజిక్ లవర్స్ లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.



# మార్చి 24న ఓ భామ అయ్యో రామ' టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ కథానాయకుడు సుహాస్ , మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తూ అందరిని అలరించడానికి సిద్ధమయ్యాడు హీరో సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు,వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. కాగా ఈ చిత్రం టీజర్ మార్చి 24న ఉదయం 11 గంటల 7నిమిషాలకు విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్. దీనికి సంబంధించిన ఓ బ్యూటిఫుల్ పోస్టర్‌తో టీజర్ అనౌన్స్ చేశారు నిర్మాతలు. ఈ బ్యూటిఫుల్ పోస్టర్ నెటిజన్లు ఆకట్టుకుంటోంది. నిర్మాత మాట్లాడుతూ ''సుహాస్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచే చిత్రంగా ఇది ఉంటుంది. రాబోయే టీజర్ ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతుంది. ఈ సినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఓ బెస్ట్ క్వాలిటీ సినిమాను అందించబోతున్నాం. ఈ చిత్రంలో సున్నితమైన ప్రేమ భావోద్వేగాలతో పాటు అంతకు మించిన ఫన్ ఉంటుంది. ఈ చిత్రంలోని వినోదం ఆడియన్స్‌ను ఎంతో ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం వుంది. ఈ వేసవిలో ఓ భామ అయ్యో రామ బెస్ట్ ఎంటర్ టైనర్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.



# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడిరచి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215